**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20.09.2018.**

## సైబర్ నేరానికి పాల్పడిన కేసులో నైజీరియా మరియు ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన ముగ్గురు అంతర్ జాతీయ నిందితులకు ఒక్కొక్కరికి రూ.60 వేలు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని మాచవరం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.683/2017 సెక్షన్ 420 ఐ.పి.సి. 66 ఆఫ్ ఐ.టి యాక్ట్** కేసులో నిందితలైన 1) ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన మహమద్ తోహిద్ అలియాస్ తోసిద్ ఖాన్ అలియాస్ రషీద్(26), 2) ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన జియాఉల్ హుస్సేన్(25), 3) నైజీరియాకు చెందిన ఆదిగుం బాబాతుండె కమల్ అలియాస్ ఆదిగు స్మితా బాబా తుండే అలియాస్ కమల్ అలియాస్ స్మిత్(39)లపై ది.20.09.2018న 1వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితులకు ఒక్కొక్కరికి రూ.60,000 చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఒకవేళ జరిమానా కట్టని ఎడల 9 నెలలు సాధారణ జైలు శిక్ష విదిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి మాచవరం పోలీస్‌స్టేషన్, పార్చున్ మురళీ మేనేజర్ అయిన సుజిత్ చామ్‌కుట్టి అను అతనిని ది.18.12.2017వ తేదిన పై నిందితులు ఫోన్ చేసి ఇంకంటాక్స్ అధికారులమని పరిచయం చేసుకుని ఆడిట్‌లో మీరు కొంత నగదును కట్టాలి అని చెప్పి ఫిర్యాదికి ఫోన్ ద్వారా తెలిపి మీ అకౌంట్ సెటిల్ చేస్తామని నమ్మ బలికి వారికి సంబందించిన బ్యాంక్ అకౌంట్ నెంబర్‌ను మెసేజ్ పెట్టడం జరిగింది. అంతట ఫిర్యాది వారికి అన్‌లైన్ ద్వారా రూ.4,50,000ను వారి ఎకౌంట్‌కు పంపడం జరిగిది. తరువాత వారికి ఫోన్ మరియు మెసేజ్‌లు చేయగా వారి నుండి సరైన సమాదాన రాకపోవడంతో పై ముగ్గురు నిందితులు మోసం చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాచవరం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఉమామహేశ్వర రావు గారు కేసు నమోదు చేయగా, ఎస్.ఐ శ్రీ జానకీ రామయ్య గారు నిందితలైన 1) ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన మహమద్ తోహిద్ అలియాస్ తోసిద్ ఖాన్ అలియాస్ రషీద్(26) 2) ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన జియాఉల్ హుస్సేన్(25)లను ది.27.12.2018వ మరియు 3) నైజీరియాకు చెందిన ఆదిగుం బాబాతుండె కమల్ అలియాస్ ఆదిగు స్మితా బాబా తుండే అలియాస్ కమల్ అలియాస్ స్మిత్(39)ను ది.09.04.2018 అరెస్ట్ చేయగా, శ్రీమతి సహేరా గారు చార్జిషీటును ఫైల్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నిందితులైన నిందితలైన 1) ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన మహమద్ తోహిద్ అలియాస్ తోసిద్ ఖాన్ అలియాస్ రషీద్(26), 2) ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన జియాఉల్ హుస్సేన్(25), 3) నైజీరియాకు చెందిన ఆదిగుం బాబాతుండె కమల్ అలియాస్ ఆదిగు స్మితా బాబా తుండే అలియాస్ కమల్ అలియాస్ స్మిత్(39)పై నేరం రుజువు కావడంతో 1వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీ పి.బాల వెంకట కోటేశ్వర రావు గారు ది.20.9.18న నిందితులకు ఒక్కొక్కరికి రూ.60,000 చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఒకవేళ జరిమానా కట్టని ఎడల 9 నెలలు సాధారణ జైలు శిక్ష విదిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

-- xx --